క్లుప్తంగా

నేటి నుంచి పలు గ్రామాల్లో యాత్రలు


గెడ్డకంచరాంలోని పైడితల్లి అమ్మవారు

జి.సిగడాం: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నుంచి యాత్రలు ప్రారంభం కానున్నాయి. మెట్టవలస ఏకశిలా పర్వతంపై వెలసియున్న మల్లికార్జున స్వామి యాత్ర మహోత్సవాలు ఆదివారం నుంచి మూడు రోజులు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే గెడ్డకంచరాం గ్రామంలో 16 తేదీ నుంచి పైడితల్లి మ్మవారి యాత్ర మహోత్సవాలను మూడు రోజులు నిర్వహిస్తారు. మధుపాం గ్రామంలో దుర్గాదేవి అమ్మవారి ఉత్సవాలను 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు. సుదూరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. యాత్ర సందర్భంగా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

సచివాలయ ఉద్యోగుల సంఘంలో సముచిత స్థానం


జయప్రకాష్


గురుగుబెల్లి అఖిల్

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘంలో ఎచ్చెర్ల మండలానికి చెందిన ఉద్యోగులకు సముచిత స్థానం లభించింది. అల్లినగరం, కొయ్యాం సంక్షేమ సహాయకులు గురుగుబెల్లి అఖిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, జయప్రకాష్ ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

క్రికెట్ పోటీ విజేత రణస్థలం


రణస్థలం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సాయికుమార్

రణస్థలం: జె.ఆర్.పురం హైస్కూల్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు, మేమున్నాం స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు పచ్చిగుళ్ల సాయిరాం అధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు శనివారం జరిగాయి. మొత్తం తొమ్మిదిజట్లు తలపడగా..విన్నర్‌గా రణస్థలం, రన్నర్‌గా కొండములగాం జట్లు నిలిచాయి. విన్నర్ జట్టుకు షీల్డ్‌తో పాటు రూ. 5 వేలు, రన్నర్‌కు రూ. 3 వేలు నగదు పురస్కారం అందజేశారు.

నేటి నుంచి గురమ్మ పేరంటాల జాతర

లావేరు: గుర్రాలపాలెం గ్రామంలోని గురమ్మ పేరంటాలు జాతరను ఈనెల 15 నుంచి 17వతేదీ వరకూ ఘనంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ఈ ప్రాంతీయులు భావిస్తున్నారు. దీంతో ఈ జాతరకు స్థానికులతోపాటు కోల్‌కతా, ఖుర్దారోడ్, మద్రాసు, విజయవాడ, గుంటూరు, హనుమాన్ జంక్షన్, విజయనగరం తదితర ప్రాంతాలకు చెందిన వారు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఉత్సవాల్లో భాగంగా అఖండ దీపారాధన, ప్రత్యేక పూజలు, బోనాలు వంటివి నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

యుద్ధవీరుడికి సత్కారం


ఆనందరావును సత్కరిస్తున్న గ్రామస్తులు

జి.సిగడాం: మండలంలోని ధవళపేటకు చెందిన విశ్రాంత యుద్ధ సైనికుడు బొడ్డేపల్లి ఆనందరావుకు శనివారం గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. 1968లో దేశ రక్షణ బాధ్యతలకు ముందడుగు వేసి యుద్ధంలో సేవలందించారు. గ్రామంలో సుమారు 190 మంది యువకులను సైనికులుగా చేర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత పేడాడ శ్రీరామమూర్తి, కృష్ణంరాజు, సత్తెరాజు, స్వాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ అందజేత

లావేరు: పాడి రైతులకు రాయితీపై పశువుల దాణా అందజేస్తామని శ్రీకాకుళం జెర్సీ డెయిరీ మేనేజరు టి.దివాకరరావు అన్నారు. పెదలింగాలవలసలో 50 మంది పాడి రైతులకు సంక్రాంతి బోనస్‌గా రూ.46 వేలు, సిల్వర్ బకెట్లను శనివారం పంపిణీ చేశారు. ఉచితంగా పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

పొగమంచుతో అవస్థలు

లావేరు: మండలంలో శనివారం వేకువజాము నుంచి ఉదయం 9.30 గంటల వరకూ దట్టంగా పొగమంచు కురిసింది. దీంతో వాహనచోదకులు, రైతులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎదురెదురుగా వచ్చిన వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. భారీ వాహనదారులు పట్టపగలు కూడా లైట్లు వేసుకొని..నెమ్మదిగా వెళ్లాల్సి వచ్చింది.


జి.సిగడాంలో ఎగసిపడుతున్న భోగి మంట


ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో భోగి సందడి


లావేరు: బెజ్జిపురంలో భోగి మంట కాగుతున్న స్థానికులు


శ్రీకాకుళం కల్చరల్: భోగి మంటల వద్ద నృత్యాలు చేస్తున్న దృశ్యం

భోగి వేళ..పులకించిన పల్లె

పల్లె పులకించింది. సంక్రాంతి పండుగలో ప్రధాన ఘట్టమైన భోగి పర్వదినాన్ని ప్రజలు శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా..పెద్దా తారతమ్యం లేకుండా తెల్లవారుజాము నుంచే పోటాపోటీగా భోగి మంటలు వేసి సందడి చేశారు. పిల్లలు సంప్రదాయబద్ధంగా పిడకలను మంటల్లో వేసి మురిసిపోయారు. పలు గ్రామాల్లో ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల పాటలతో పల్లెలు..పట్టణాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.


ఎచ్చెర్ల క్యాంపస్: దేవీపీఠంలో పిల్లలపై భోగి పండ్లు పోస్తున్న ప్రధాన అర్చకులు బాలభాస్కరశర్మ


శ్రీకాకుళం కల్చరల్: ఏపీహెచ్‌బీ కాలనీలోని భోగి మంటల వద్ద ఉన్న మహిళలు


శ్రీకాకుళం కల్చరల్: వీధుల్లో భోగి మంటలు వేసిన దృశ్యం


ఎచ్చెర్ల క్యాంపస్: కుంచాలకూర్మయ్యపేటలోని దేవీపీఠంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


శ్రీకాకుళం అర్బన్: ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో భోగి వేడుకలు


శ్రీకాకుళం కల్చరల్: చిన్నారికి భోగిపండ్లు పోస్తున్న దృశ్యం


శ్రీకాకుళం అర్బన్: గూనపాలెంలోని రాజీవ్ పార్కు వద్ద భోగి వేడుకలు


శ్రీకాకుళం అర్బన్: స్వీట్లు పంపిణీ చేస్తున్న డా.శ్రీనివాస్ పట్నాయక్, కర్నేని పద్మావతిలు


గార: కె.మత్స్యలేశంలో మహిళల నృత్య ప్రదర్శన


గార: డాన్సులు చేస్తున్న యువకులు

కమనీయం.. గోదాదేవి కల్యాణం


దూదివారి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదారంగనాథుల కల్యాణ వేడుకలు


నారాయణ తిరుమలలో కల్యాణ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


పాత శ్రీకాకుళం కల్యాణ వెంకన్న ఆలయంలో..


కోదండ రామాలయంలో గోదాదేవి కల్యాణం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా గోదా రంగనాథుల కల్యాణోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవాల్లో పాల్గొని తరించారు. పట్టణంలోని పాలకొండ రోడ్డులో ఉన్న కోదండరామాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా గోదారంగనాథుల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బి.శేషాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.

చిన్న బజారులో...

చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదారంగనాథస్వాముల కల్యాణోత్సవం జరిగింది. ఆలయ అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ఉత్సమూర్తులను అలంకరించి సంప్రదాయంగా కల్యాణ వేడుకలు జరిపారు. స్వామివారికి పట్టువస్త్రాలను ఈవో సర్వేశ్వరరావు సమర్పించారు. కార్యక్రమంలో గీతా సంత్సంగం భక్తులు పాల్గొన్నారు.

కల్యాణ వేంకన్న ఆలయంలో...

పాత శ్రీకాకుళంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బూరాడ వంశీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు కల్యాణ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎల్.నందికేశ్వరరావు, మర్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ తిరుమలలో..

పట్టణంలోని గజరాతిపేటలో ఉన్న నారాయణ తిరుమలలో కల్యాణ వేడుకలు జరిపారు. ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు నేతృత్వంలో స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించి కల్యాణ వేడుకలు సంప్రదాయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తుల సహకారంతో బంగారు లక్ష్మీదేవి కాసుల దండను అలంకరించారు. కార్యక్రమంలో వేంకటరామానుజ సేవాదళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి


ప్రత్యేక అలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకొండ రోడ్డులో వేంజేసిన విజయగణపతి స్వామి వారిని శనివారం ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు పెంట సూర్యనగేష్‌శర్మ, శ్రీధర్‌శర్మల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించి, భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు.

పోగొట్టుకున్న పత్రాలు అందజేత


ప్రయాణికుడు నరేష్‌కు అతని సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: పలాసకు చెందిన అర్జి నరేష్ ఏపీఎస్ ఆర్టీసీలో శనివారం బొబ్బిలి నుంచి శ్రీకాకుళంనకు ప్రయాణించాడు. ఆర్టీసీ బస్సు బొబ్బిలి నుంచి రాజాంకు వచ్చిన తర్వాత ప్రయాణికుడు నరేష్ అత్యవసర పని నిమిత్తం దిగిపోయాడు. అయితే అతని వెంట తెచ్చుకున్న ఫొటో ఫ్రేమ్‌లు, విలువైన పత్రాలు బస్సులో ఉండిపోయాయి. బస్సు శ్రీకాకుళం కాంప్లెక్స్‌కు చేరుకున్న తర్వాత ఆ సామాగ్రిని గమనించిన బస్ సర్వీస్ కండక్టర్ వి.రమేష్ ఆర్టీసీ ఎస్‌ఎం వి.శామ్యూల్‌కు అందజేశారు. అనంతరం నరేష్ శ్రీకాకుళం ఆర్టీసీ విచారణ కేంద్రం వద్దకు వచ్చి విషయం వివరించడంతో, అతనివి అని నిర్ధారించి ఆర్టీసీ సెక్యూరిటీ ఎం.ప్రసాదరావు చేతులమీదుగా నరేష్‌కు అందజేశారు.

వేంకటేశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి


జస్టిస్ రాజశేఖర్‌కు ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని నారాయణ తిరుమల కొండపై వేంచేసిన వేంకటేశ్వరస్వామి వారిని హైకోర్టు జడ్జి జస్టిస్ తర్లాడ రాజశేఖర్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్యామలరావు, అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు సంప్రదాయ స్వాగతం పలికారు. అనంతరం గోత్రనామాలతో అర్చనలు చేసి మహదాశీర్వాదం అందజేసి ప్రసాదాన్ని అందించారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఎచ్చెర్ల క్యాంపస్, ఎచ్చెర్ల: ఫరీదుపేట గ్రామంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి సమక్షంలో సంక్రాంతి సంబరాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంబరాల్లో భాగంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిగా కోటిపాత్రుని విజయలక్ష్మికి రూ. పది వేలు, ద్వితీయ బహుమతిగా సూర మాధవికి రూ. 5 వేలు, మూడోస్థానంలో నిలిచిన జి.అఖిలకు రూ. 3 వేలు, పలువురికి కన్సొలేషన్ బహుమతి అందించారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ


శ్రీకాకుళం కల్చరల్: పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


రణస్థలం: దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బవిరి రమణ

రణస్థలం: సంక్రాంతినిపురస్కరించుకుని మండలం కేంద్రం జె.ఆర్.పురం పంచాయతీలో పని చేస్తున్న 13 మంది పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ బవిరి రమణ దుస్తులు, నిత్యావసర సరుకులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దన్నాన సీతారాం, పచ్చిగుళ్ల సాయిరాం, సుంకరి రమణ, నాగభూషణ్, పిన్నింటి సత్యంనాయుడు, దన్నాన శ్రీరామ్ పాల్గొన్నారు. అలాగే రణస్థలం, జె.ఆర్.పురం, పైడిభీమవరం, బంటుపల్లి పంచాయతీలకు చెందిన వివిధ పార్టీల నాయకులు పిన్నింటి భానోజీనాయుడు, కొప్పిశెట్టి లక్ష్మణ, వి.శ్రీనివాసరావు, ఎన్.ఈశ్వరరావులు పేదలకు దుస్తులు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

చీరలు పంపిణీ

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న మహిళలకు(స్వీపర్లు) ట్రాఫిక్ టీఐ-3 ఎల్ఎస్ నాయుడు ఆర్థిక సాయంతో శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్ఎస్ నాయుడు మాట్లాడుతూ ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న మహిళలకు సాయపడాలనే ఉద్దేశంతో చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్టేషన్ మాస్టర్ వి.శామ్యూల్, ఆర్.నవీన్‌కుమార్, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్: డీసీసీబీ కాలనీ కూడలి వద్ద సంక్రాంతి సందర్భంగా పేదలకు వస్త్రాలు శనివారం పంపిణీ చేశారు. సాయి ఇన్‌ఫ్రా డవలపర్స్ డైరెక్టర్ తమ్మినేని సత్యనారాయణ, 19వ డివిజన్ నాయకులు బీర్లంగి రామమోహనరావు, పైడి నిర్మలకుమార్, గొప్పు సంతోష్, బమ్మిడి రమేష్, గురుగుబెల్లి రామన్న, బుడుమూరు శ్రీరాములు, తమ్మినేని రామినాయుడు పాల్గొన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంత కల్యాణ్ అనురాగ నిలయం, సీవీ నాగజ్యోతి వెల్ఫేర్ సర్వీస్ సొసైటీలో ఉన్న అనాథ వృద్ధులు, చిన్నారులకు రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు దుస్తులను పంపిణీ చేశారు.


శ్రీకాకుళం అర్బన్: మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం